

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 20 సెప్టెంబర్ 2024 11పేజీలు


## వన సంరక్షణ...

# జీవ జాల పరిరక్షణ

- అటవీ శాఖ వినూత్న యత్నం
- సిరిసిల్ల రెంజ్ లో ప్రత్యేక పనులు
- అడవి కోసం రాక్ ఫిల్ డ్యాం లు, ఫైర్ లైన్స్,
- జీవరాశుల కోసం వ్యూ లైన్స్, చెలిమెలు, ర్యాంప్ వెల్స్
- నీళ్ల కోసం పీటీలు , చెక్ డ్యాములు
- గ్రామస్తులు సహకరిస్తే అద్భుతలే
- అడవి శాఖ అధికారులు



**సూర్య, ఎల్లారెడ్డిపేట**

ప్రకృతి ప్రకోపానికి అనేక విపత్తులను తరచూ చూస్తూనే ఉన్నాం. అడవి బతికితే సకల జీవరాశులు వాటిపై ఆధారపడే మనుషులు సంతోషంగా జీవించే సత్యాన్ని గ్రహించని కొందరు అక్రమార్కులు అడవిని విచ్చలవిడిగా నరికి భావితరాల ఆరోగ్య భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా సిరిసిల్ల అటవీ ప్రాంతంలో అటవీ భూమిని కబ్జా చేసే ప్రయత్నాలను ఓవైపు అడ్డుకుంటూనే మరోవైపు సిరిసిల్ల ఫారెస్ట్ రేంజ్ లో ప్రత్యేక చొరవ చూపి ప్రత్యేక అభివృద్ధి పనులను చేపట్టారు. వన సంరక్షణ, జీవరాశులను కాపాడటం అవి ప్రమాదాలకులోను కాకుండా పలు ఏర్పాట్లు చేశారు. వీటితో పాటు భూగర్భ జలాల పెంపు, భూసార పరిరక్షణ కోసం చేపట్టిన పనులు అటవీ సంరక్షణకు వారు పడే తప్పనకు అద్దం పడుతున్నది. గ్రామాల్లో ప్రజలు సహకరిస్తే ఇంకా అద్భుతాలు చేసి చూపు తామని అటవీశాఖ అధికారులు తెలిపారు. సిరిసిల్ల ఫారెస్ట్ రేంజ్ లో చేపట్టిన అభివృద్ధి పనులపై సూర్య ప్రత్యేక కథనం 2లో








## పారిశుద్ధ్య కార్మికులు

# ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

- పారిశుద్ధ్య కార్మికులకు భీమా సౌకర్యం
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య - మానకొండూర్ :**

ఊరును శుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం మానకొండూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలువురు పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య కార్డులు, బీమా పత్రాలు, విధుల నిర్వహణకు అవసరమైన (మిగతా 2లో)

# పట్టపగలే దారుణ హత్య

## - పది గుంటలే ప్రాణం తీసింది

**సూర్య-పెద్దపల్లి రూరల్**

భూ వివాదంలో వ్యక్తి హత్యకు గురైన సంఘటన పెద్దపల్లి మండలంలో చోటు చేసుకుంది. కొత్తపల్లి గ్రామ శివారులో రిటైర్డ్ రైల్వే ఉద్యోగి కల వేన రాజేశం (60) దారుణ హత్యకు గురయ్యాడు. గ్రామస్తుల కథనం ప్రకారం.. గత 15 ఏళ్లుగా అదే గ్రామానికి చెందిన వారి దగ్గరి బంధువులతో మృతునికి భూ వివాదం నెలకొని ఉంది. ఇరువురి మధ్య కేవలం పది గుంటల వ్యత్యాసం (మిగతా 2లో)



# ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలను కలెక్టర్ బి. సత్య ప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాఫ్ డీటెయిల్స్ డిజిటల్ లాబ్ అనాటమీ మ్యూజియం రీసెర్చ్ రూమ్ (మిగతా 2లో)





















నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
శుక్రవారం 20 సెప్టెంబర్ 2024




# మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం

**సూర్య మేడిపల్లి**

మేడిపల్లి మండల స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఎస్ జి ఎఫ్ పోటీలను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల బాలుర ప్రిన్సిపల్ పి. వెంకటేశ్వర్ రావు గురువారం ప్రారంభించారు. ఈ పోటీలకు మేడిపల్లి మండలంలో ఉన్న అన్ని రకాల పాఠశాలల పిల్లలు పాల్గొని విజేతలుగా నిలవడంతో పాటు, నైపుణ్యం కలిగిన క్రీడా విద్యార్థులను, జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది. ఈరోజు ఆటల అనంతరం ముగింపు వేడుకలకు మండల విద్యాధికారి జి. నరేష్ ప్రిన్సిపల్ పి వెంకటేశ్వర్ రావు హాజరయ్యి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అదేవిధంగా చదువుతో పాటు ఆటల్లో కూడా విద్యార్థులు నైపుణ్యాన్ని ప్రదర్శించాలని సందేశాన్ని ఇచ్చారు.



కార్యక్రమానికి వ్యాయమ ఉపాధ్యాయులు పుష్పలత, గాజుల నిరంజన్ కుమార్, కిషోర్, సురేష్, తిరుమల్, దయాకర్ శ్యామ్, లక్ష్మణ్ ప్రశాంత్ క్రీడలను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించారు. నిర్వహించిన వివిధ క్రీడల్లో ఈ పాఠశాలలకు చెందిన విద్యార్థులు విజేతలుగా నిలిచారు. బాలురు విభాగం అండర్- 17 ఖో ఖోలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులు ప్రథమ స్థానంలో జెడ్ పి హెచ్ ఎస్ వల్లంపల్లి ద్వితీయ స్థానంలో నిలిచారు. అండర్ 14 ఖో ఖో విభాగంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవగా ద్వితీయ స్థానంలో జడ్పీహెచ్ఎస్ నిలిచారు.అండర్ 14 విభాగం బాలుర వాలీబాల్ ప్రథమ స్థానంలో గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో ,ద్వితీయ స్థానంలో జడ్పీహెచ్ఎస్ మేడిపల్లి విద్యార్థులు. అండర్ 17 బాలికల విభాగంలో జడ్పీహెచ్ఎస్ మేడిపల్లి ప్రథమ స్థానంలో నిలువగా సన్రైస్ పోరుమళ్ళ ద్వితీయ స్థానంలో నిలిచారు. అండర్ 17 కబడ్డీలో గురుకుల పాఠశాల మొదటి స్థానం సాధించారు.

## ఆర్ బి ఎస్ కే ఉద్యోగాల అభ్యర్థులు అభ్యంతరాలు ఉంటే తెలపాలి

**- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల**



గత ఫిబ్రవరి 27 న జారీ చేసిన ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్, ఫార్మసిస్ట్, సంబందించిన పోస్టుల భర్తీ కొరకు దరఖాస్తు చేసుకొనిన అభ్యర్థుల ప్రాథ మిక జాబితా జిల్లా అధికారిక వెబ్ సైట్ www.jagtial.telangana.gov.in లో ప్రదర్శించబడినవని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ తమ వివరాలను సరి చూసుకొని ఏవేని అభ్యంతరాలు ఉన్నచో ఈ నెల 20 ఉదయం 10.30 నుండి 25 సాయంత్రం 5.00 గం.ల లోపు వ్రాతపూర్వకంగా తగిన సర్టిఫికెట్ కాపీలు జత చేస్తూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయము, రూమ్ నెం 226, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము లో కార్యాలయ పని దినములలో సమర్పించగలరని సూచించారు. గడువు తేదీ తర్వాత ముట్టిన అభ్యంతరాలు పరిశీలించబడవని కలెక్టర్ పేర్కొన్నారు.

## గణిత విజ్ఞానమేల ప్రారంభం

**సూర్య -కోరుట్ల**



కోరుట్లపట్టణములోని శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాలలో గురువారం నాలుగు జిల్లాల విభాగ స్థాయి గణిత & విజ్ఞాన మేళా కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డిప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలో నాలుగు జిల్లాలలోని శిశు మందిరం పాఠశాలల నుండి సుమారు 200 మంది చిన్నారులు వారి వారి ప్రయోగాత్మకంగా తయారుచేసిన వివిధ ప్రయోగాలను ప్రదర్శించడం జరిగింది.డాక్టర్ వేముల రవికిరణ్ అధ్యక్షతన జరిగిన ఇట్టి కార్యక్రమంలో కోరుట్ల తహశీల్దార్ కిషన్ విశిష్ఠ అతిథిగా పాల్గొన్నారు. అలాగే మునిసిపల్ కమిషనర్ తిరుపతి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.ప్రధాన వక్తగా జిన్న సత్యనారాయణరెడ్డి ప్రత్యేక అథితులుగా జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజ శేఖర్, మండల విద్యాధికారి నరేషం,ఆత్మీయ అథితులుగా డాక్టరు దిలీప్ రావు, డాక్టరు పెండ్యాల రమేష్, డాక్టరు రేగొండ రాజేష్ పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో శిశు మందిరం విభాగ్ సైక్షనిక్ ప్రముఖులు కాటం రవీందర్, ప్రముఖ న్యాయవాది బొడ్ల శ్రీనివాస్,ప్రభంధ కారిణి కార్యదర్శి వనపర్తి చంద్ర మోహన్,కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, ప్రదానాచర్యులు గోపు వెంకటేష్,సభ్యులు అందె శివ ప్రసాద్, ఎలిమిల్ల మనోజ్ కుమార్, కొత్త సందీప్, కొండ బత్తిని అమర్నాథ్, సమితి కార్యదర్శి చెట్పల్లి శంకర్, సభ్యులు వడ్లకొండ రాజ గంగాధర్, ముదిగొండ రాజేశం, బీమనాతి రాజ గంగారాం వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు తెలుపాలి

**సూర్య -కోరుట్ల రూరల్**



గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటర్ ముసాయిదా, ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలుపాలనిఎంపీడీవో రామకృష్ణ అన్నరు. గురువారంమండల పరిషత్ కార్యాలయములో వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులతో గ్రామ పంచాయతీ ఎన్నికల వార్డ్ ముసాయిదా ఓటర్ లిస్ట్ పై ఏమైనా అభ్యంతరములు ఉంటే తెలుపుట కొరకు సమావేశము నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీఓ వి. రామకృష్ణ తో పాటు ఎంపీవో కృపాకర్, కొంతం రాజాం గారు, దారిశెట్టి రాజేష్ గారు, పంచిరి విజయ్ కుమార్, నర్సారెడ్డి, నరేందర్, విశ్వనాథ్, రాములు, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల నాయకులతో ఎంపిడిఓ సమావేశం

**సూర్య - కథలాపూర్**

మండల ప్రజా పరిషద్ కార్యాలయంలో గురువారం ఎంపిడిఓ శంకర్ ఆద్వర్యంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయితీ ఓటర్ జబితా ప్రచురితం కావడంతో వాటిపై గ్రామాల్లో ఎమైనా అభ్యంతరాలు ఉంటే మాకు తెలుపాలని వారికి తెలిపినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కాయితి నాగరాజు, ఎంజి రెడ్డి, రాచమడుగు వేంకటేశ్వర రావు, కాశోజీ ప్రతాప్, కల్లెడ శంకర్ తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

**- జగిత్యాల జిల్లా వైద్యాధికారి ఎన్ శ్రీనివాస్**

**సూర్య, పెగడపల్లి**



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా ప్రభుత్వ వైద్యాధికారి ఎన్. శ్రీనివాస్ అన్నారు. పెగడపల్లి ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలను గురువారం జిల్లా వైద్యాధికారి సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు సూచించి వైద్య సేవలు అందించాలని గత ఆగస్టు నెల కంటే ఈ నెలలో జ్వరాలు తగ్గాయని డ్రై డే వలన మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డి నరేష్, వైద్య సిబ్బంది మహేందర్ రెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతు నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయం

**సూర్య - కథలాపూర్**



తెలంగాణ ప్రభుత్వం రైతు నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని భా జ పా కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కొడిపల్లి గోపాల్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షుడు కంటే సత్యనారయణ తో కలిసి మాట్లాడారు .రుణమాఫీ కాలేదని రెట్కతులు ప్రజా భవన్ ముట్టడికి వెళ్ళడానికి నిర్ణయించుకున్న సమయంలో అర్ధరాత్రి అరెస్టు చేయడాన్ని మా పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాగానే ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణాన్ని ఆగస్టు 15 తేది లోగా మాఫీ చేస్తామని చేయలేదని మండి పడ్డారు. రుణమాఫి యాభై శాతం మంది రైతులకు మాత్రమే మాఫీ అయిందని, వ్యవసాయ అధికారులు రైతుల వివరాలు సేకరించి నెలలు గడుసున్నా ఇప్పటివరకు రుణమాఫి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్ష కాలపు పంటకు ఎకారానికి రూ: 7500 వెంటనే రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు రాచమడుగు వేంకటేశ్వర రావు తదితరులు ఉన్నారు.

## ఓటరు జాబితా పై అభ్యంతరాలు ఉంటే తెలుపాలి

**సూర్య,రాయికల్**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు, ప్రతినిధులతో సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బింగి చిరంజీవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకారం రాయికల్ మండలములోని (32) గ్రామ పంచాయతిల (276) వార్డుల వారి ఓటర్ల ముసాయిద జాబితా తయారు చేసి, అన్ని గ్రామ పంచాయతిలలో ప్రచురించబడిన ఓటర్ల జాబితా విషయములో ఏమైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత మండల పరిషత్ కార్యాలయంలో తెలుపాలని ఆయన అన్నారు.అభ్యంతరాలు ఉంటే ఈ నెల21 లోపు మండల పరిషత్ కార్యాలయంలో వ్రాత పూర్వకంగా అందజేయాలని ఆయన తెలిపారు.ఇట్టి సమావేశములో ఎంపీఓ సుష్మ,వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు,ప్రతినిధులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే ఐజెయు అనుబంధ సంఘాల కమిటీ సభ్యుల ఎన్నిక

**సూర్య జగిత్యాల**





జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన పాత్రికేయులు హైదరాబాదులోని యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో, టీయూడబ్ల్యూజే, అనుబంధ సంఘాల విభాగాలో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన టీ.వి.సూర్యం సోషల్,డిజిటల్,మీడియా రాష్ట్ర కమిటీ సభ్యులుగా జగిత్యాల పట్టణానికి చెందిన పాత్రికేయుడు ముజాహిద్ ఆదిల్ దాడుల వ్యతిరేక రాష్ట్రకమిటీ,సభ్యులుగా నియామకమయ్యారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ మాపై నమ్మకంతో అప్పగించినబాధ్యతలు జిల్లా నాయకత్వంతో కలిసి విజయవంతంగా, నిర్వహిస్తామని అన్నారు. మా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు,కార్యదర్శి ప్రదీప్ టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేంద్ర కుమార్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి,నక్క లక్ష్మణ్ యాదవ్, పట్టణ ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు వీరి నియామకం పట్ల జగిత్యాల జిల్లా లోని,వివిధ రాజకీయ పార్టీల,ప్రజా సంఘాల,కుల సంఘాల నాయకులు హర్షం వెలిబుచ్చారు

## టి.యు.డబ్ల్యూజె ఐజేయు జర్నలిస్టుల సన్నాహక సమావేశం

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలో,టి యు డబ్ల్యూ యూనియన్ జర్నలిస్టుల సన్నాహక సమావేశం గురువారం జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు అధ్యక్షతన జగిత్యాల ప్రెస్ క్లబ్ లో జరిగింది. జర్నలిస్టుల సమస్యలపై, వచ్చే నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో హైదరాబాదులో ఆత్మీయ సమ్మేళనం జరగనుంది. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా నుండి అధిక సంఖ్యలో జర్నలిస్టులు హాజరయ్యే విధంగా జర్నలిస్టులు నిర్ణయం తీసుకున్నారు. యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె, సురేంద్ర కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే యూనియన్ ప్రథమ కర్తవ్యం వారికి రావాల్సిన హక్కులు రావడానికి నాయకత్వం ముందుంటుందని అన్నారు. త్వరలో అర్హులైన జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రితో ఆత్మీయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో సభ్యులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ ప్రదీప్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారి, నక్క లక్ష్మణ్ యాదవ్, రాష్ట్రసోషల్, డిజిటల్ మీడియా సభ్యులు టీవీ సూర్యం, దాడుల నిరోధక కమిటీ సభ్యులు ముజాహిద్ ఆదిల్ జిల్లా కార్యవర్గంతో పాటు వివిధ మండలాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన సభ్యులను, ఘనంగా సన్మానించిన పాత్రికేయులు సమావేశ అనంతరం నూతనంగా ఎన్నికైన అనుబంధ కమిటీల రాష్ట్ర సభ్యులు, టీవీ సూర్యం ముజాహిద్ ఆదిల్ లను, జగిత్యాల జిల్లాలోని పాత్రికేయులు శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శుక్రవారం 20 సెప్టెంబర్ 2024




# సింగరేణి సంస్థ లాభాల వాటా చెల్లింపులో జాప్యం ఎందుకు

## - టీబీజీకేఎస్ ధర్నాతో నిరసన

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంలో కార్మికులకు రావాల్సిన లాభల వాటా తక్షణం చెల్లించాలని టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో గురువారం సెంటినరీ కాలనీ జనరల్ మేనేజర్ కార్యాలయంలి ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.పర్సనల్ మేనేజర్ సుదర్శనం కు వినతి పత్రం ఇచ్చారు.సింగరేణి సంస్థ 2023-24 సంవత్సరంలో నిర్ధారిత 70 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడానికి ఉద్యోగులు, సూపర్వైజర్లు, అధికారులు, కార్మిక సంఘాలు అకుంఠిత దీక్షతో కృషి చేశాయి.సింగరేణి సంస్థ అత్యధిక లాభాలు సాధించడం ఖాయమని ఉన్నతాధికారులు పదేపదే చెబుతూ వచ్చారు. కానీ ఆరు నెలలు గడిచిన ఇప్పటివరకు వాస్తవ లాభాలను వెల్లడించడంలో జరుగుతున్న జాప్యం వలన కార్మికుల్లో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి, తీవ్ర అసహనం వ్యక్తం అవుతుంది. సింగరేణి కార్మికులు తిరగబడి పోరుబాట ఎంచుకోకముందే యాజమాన్యం స్పందించాలని డిమాండ్ చేస్తున్నాం. సంస్థ పరిరక్షణకు, దేశ అభివృద్ధికి కంకణ బద్దులై బొగ్గు గని కార్మికులు పనిచేస్తున్న విషయం మీకు తెలిసిందే. కార్మికుల ఓపికను పరీక్షించకుండా ఈ నెలాఖరులోపు సాధించిన లాభాలు,లాభాల నుండి కార్మికుల వాటాగా 35% చెల్లించే విధంగా ప్రకటించాలని టీబీజీకేఎస్ డిమాండ్ చేస్తున్నది. యాజమాన్యం స్పందించి తగు నిర్ణయం తీసుకోని యెడల పారిశ్రామిక ప్రశాంతత దెబ్బతినే అవకాశాలు మెండుగా ఉన్నాయి.వాస్తవ పరిస్థితులను, కార్మికుల మనోగతాన్ని అర్థం చేసుకొని తక్షణమే మీరు దృష్టి సారించి లాభాలను వెల్లడించాలని, లాభాల వాటా చెల్లింపు తేదీని కూడా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం. ఆర్జీ-3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి,సెంట్రల్ కమిటీ నాయకులు దేవ శ్రీనివాస్, కేశవరావు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంతరావు, పూలేటి రమేష్, వివి గౌడ్, గట్టు శీను, పిట్ సెక్రటరీలు వేముల రవిశంకర్, జిటుకు శ్రీనివాస్, దాసరి మల్లేష్, నాయకులు తిరుపతి, అశోక్,ప్రవీణ్, గండి శ్రీనివాస్,సందీప్, సదానందం,రవీందర్, సారయ్య,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

## - ఐ సి టి సి కౌన్సిలర్ సత్యానందం

**సూర్య, మంథని**



ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలని ఐ సి టి సి కౌన్సిలర్ సత్యనందం అన్నారు. గురువారం మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. నేటి సమాజంలో ఈ వ్యాధి వ్యాపించకుండా ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపడుతుందన్నారు. విద్యార్థులకు ఈ వ్యాది గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉన్నపుడే రాకుండా నిరోధించుకునే అవకాశం ఉంటుందన్నారు. చిన్న వయసులోనే ఆకర్షణలలో పడి బంగారు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని, నివారణ ఒక్కటే మార్గం అన్నారు. పెళ్లికి ముందు శృంగారంలో పాల్గొనడం ద్వారా సుఖవ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని, వ్యాధి ఉన్నవల్లతో కలసి తిన్నా,ఉన్నా సోకదన్నారు. ఈ వ్యాధిపై అనుమానాలు ఉన్నవాళ్ళు టోల్ ఫ్రీ నెంబర్ 1097 కి కాల్ చేసి తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, అధ్యాపకులు ఝాన్సీ, శ్రీధర్ రావు, తిరుమల్, తిరుపతి, నగేష్, శ్రీదేవి, ల్యాబ్ టెక్నషియన్ సుకుమార్ పాల్గోన్నారు.

# మత్తు పదార్థాలు భవిష్యత్తును నాశనం చేస్తాయి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మత్తు పదార్థాలు భవిష్యత్తును నాశనం చేస్తాయని హెచ్ ఈ ఓ లక్ష్మణ్ అన్నారు. మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో ఉన్నత పాఠశాలలో గురువారం మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్, సిగరెట్ తదితర వాటిపై విద్యార్థులకు సమావేశపరిచి ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెచ్ఈఓ లక్ష్మణ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్ ఓ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్నప్పుడు చెడు, మత్తు, వాటికి దూరంగా ఉండాలి అన్నారు. చదువుపైనే ప్రత్యేక దృష్టి సారించి ఉపాధ్యాయులు చెప్పే పాఠ్యాంశాలు శ్రద్ధగా విని గొప్పగా చదువుకొని గొప్ప గొప్ప కొలువులో ఉండి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు, కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి అన్నారు. సిగరెట్, గంజాయి తదితర మత్తు పదార్థాలు సేవించడం వలన క్యాన్సర్, టిబి, పలు రకాల రోగాలు వచ్చి చిన్నతనములోనే ప్రాణాలు కోల్పోవలసి వస్తుందని అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా విద్యార్థులు కూడా గ్రామీణ ప్రాంత వాసులకు తెలియజేయాలి అన్నారు. మీ మీ గ్రామాల్లో ఎవరైనా మత్తు పదార్థాలు వాడితే వారి విషయాలు మాకు తెలియజేస్తే వారికి అవగాహన కల్పించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శైలజ, ఉపాధ్యాయులు రాజేశ్వర్, ప్రసాద్, ఆశాలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలతో ఎంపీడీఓ సమావేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం రాజకీయ పార్టీలతో ఎంపీడీఓ బి. శైలజరాణి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు-2024 పై సమావేశం జరిగింది. ఓటర్ లిస్టులో ఫోటోల జాబితా ఇతర అంశాలపై అభ్యంతరాలు, ఇతర అంశాలపై చర్చ జరిగింది.ఓటర్ లిస్టు లో మార్పులు చేర్పులు చేయడం జరుగుతుందని దానికి మీ సలహాలు సూచనలు ఇవ్వాలని ఆమె పేర్కొన్నారు. అలాగే ఒకే కుటుంబ సభ్యుల పేర్లు ఒకే పోలింగ్ బూత్ లో వచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఏదైనా ఓటర్ లిస్టులో తప్పొప్పులు ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. వివిధ పార్టీల నాయకులు సలహాలు సూచనలు ఇచ్చి రానున్న స్థానిక సాధారణ ఎన్నికల్లో సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు మల్యారి శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కాటం. సత్యం,బీఆర్ఎస్ అధ్యక్షుడు కాపరబోయిన.భాస్కర్ మాజీ ఎంపీటీసీ ఎలువాక ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితునికి అందజేసిన మంథని ఎస్సై డి.రమేష్

**సూర్య మంథని రూరల్**



మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీరాం నగర్‌కు చెందిన వోల్లాల రాంబాబు అను అతడు గత నెలలో తన గ్రామంలో ఫోన్‌ని పోగొట్టుకోగా అట్టి మొబైల్ ఫోన్ ని సెంట్రల్ ఎక్యూప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితుడికి మంథని ఎస్ఐ డి రమేష్ గురువారం రోజు అందజేశారు. ఎవరైనా ఈ విధంగా మొబైల్ ఫోనును పోగొట్టుకున్నచో సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో నమోదు చేసుకుంటే వారి ఫోన్లను గుర్తించి వారికి అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.

# దసరా సెలవులు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




తెలంగాణలో అత్యంత వైభవంగా జరుపుకునే దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం బడులకు సెలవులు ప్రకటించింది. అక్టోబర్ 2 గాంధీ జయంతి నుండి సెలవులు ప్రారంభంకానున్నాయి. బతుకమ్మ దసరా పండుగల సందర్భంగా అక్టోబర్ 2 నుంచి 14వ తేదీ వరకు 13 రోజుల పాటు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు సెలవులు ఉంటాయని విద్యాశాఖ ప్రకటించింది. అక్టోబర్ 15న పాఠశాలలు తిరిగి తెరుచుకోనున్నాయి. తెలంగాణ ప్రజలు అక్టోబర్ 12న దసరా పండుగను జరుపుకోనున్నారు.

# మహిళల భద్రత ఆన్లైన్ మోసాలపై విద్యార్థులకు షీ టీంతో అవగాహన సదస్సు నిర్వహణ

**సూర్య మంథని**



రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంథని లోని జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం తో అవగాహన సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా షీ టీం ఇన్చార్జి ఏ ఎస్ ఐ మల్లన్న మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో, కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని, మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది స్నేహాలత , సురేష్ తో పాటు హెచ్ఎం సుమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ నైట్ ఆల్ట్ బస్సు సేవలు పునరుద్ధరణ

## -మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ కు కృతజ్ఞతలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజలకు ఆర్టీసీ నైట్ ఆల్ట్ బస్సు సేవలను యధావిధిగా పునరుద్ధరించినట్లు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తెలిపారు. గతంలో గోదావరిఖని ఆర్టీసీ డిపో బస్సు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో నైట్ ఆల్ట్ చేసి ఉదయము 5 గంటలకు గంగారం, వెన్నంపల్లి మీదుగా పెద్దపల్లికి వెళ్ళేది. రాను రాను గత కొన్ని నెలలుగా ఆ నైట్ ఆల్ట్ బస్సు సేవలు నిలిపివేశారు. ప్రజల సౌకర్యార్థం కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రజలు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు తో మాట్లాడి గోదావరిఖని ఆర్టీసీ డిఎం దృష్టికి తీసుకువెళ్లి నైట్ ఆల్ట్ ఆర్టీసీ సేవలను పునరుద్ధరించినట్లు ఆయన తెలిపారు. యధావిధిగా ఆర్టీసీ నైట్ ఆల్ బస్సు నడుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా తిరిగి నైట్ ఆల్ట్ ఆర్టీసీ బస్సు సేవలు కొనసాగే విధంగా కృషి చేసిన సారయ్య గౌడ్ కు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

# జీడికే 11 ఇంక్లైన్ రోడ్డును పరిశీలించిన ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్

**సూర్య8 ఇంక్లైన్ కాలనీ**

ఆర్ జీవన్ పరిధిలో జీడికే ఓసిపి 5 మీదుగా 11 ఇంక్లైన్ కు వెళ్లే రహదారిని ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ పరిశీలించారు వర్షాల కారణంగా ఆగిపోయిన రోడ్డును గురువారం ఉదయం అధికారులతో కలిసి ఆయన పర్యవేక్షించారు త్వరగా రోడ్డు మరమ్మత్తుల పనులు పూర్తి చేసి రహదారిని ప్రారంభించాలని ఆయన అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఓసిపి 5 పి ఓ చంద్రశేఖర్ ఆర్జి వన్ బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి కోసం వైస్ ప్రెసిడెంట్ మాధన మహేష్ ఫిట్ సెక్రటరీ గుర్రం ప్రభుదాస్ తో పాటు అధికారులు పాల్గొన్నారు.

# సుంకం కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ సుంకం మల్లారెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ సుంకం రవీందర్ రెడ్డి, సుంకం సత్యనారాయణ రెడ్డి ల మాతృమూర్తి సుంకం సరోజన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా గురువారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సుంకం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సరోజన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, నాయకులు నూనెటి కుమార్ , కూకట్ల నవీన్, అడ్డగుంట శంకర్, మల్యాల రవి, నేరెళ్ల రవి, పింగిలి సత్యనారాయణ రెడ్డి, తొట్ల చింటూ, రాజిరెడ్డి, ఉన్నారు.

# ఏకలవ్య స్కూల్స్ కు మోదీ ప్రభుత్వం భారీగా నిధులిస్తోంది

## - కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ - అన్నంలో రాళ్లు వస్తుంటే ఏం చేస్తున్నారు?

## - టాయిలెట్లలో నీళ్లు రాకపోతే పట్టించుకోరా? - తగిన చర్యలు తీసుకోవాలంటూ కలెక్టర్ కు సూచన

**సూర్య, కోనరావుపేట**

'నరేంద్రమోదీ ప్రభుత్వం గిరిజన విద్యార్థులందరికీ కార్పొరేట్ కు ధీటుగా నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలు కల్పించేందుకు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ఏర్పాటు చేసి డబ్బుకు వెనుకాడకుండా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోంది. ఖర్చుకు వెనుకాడకుండా భవనాలను నిర్మిస్తోంది. ఒక్కో విద్యార్థికి సగటున రూ.1 లక్షా 9 వేలు ఖర్చు చేస్తోంది. కానీ చిన్న చిన్న సమస్యలను పట్టించుకోకపోతే ఎట్లా?" అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్కూల్ ప్రిన్సిపల్, స్టాఫ్ ను ప్రశ్నించారు. అన్నంలో ప్రతిరోజు రాళ్లు వస్తున్నయని విద్యార్థులంతా బాధపడుతున్నరు. మన పిల్లలకు ప్రతిరోజు అన్నంలో రాళ్లు వస్తే తిన్పిస్తామా? అయినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? టాయిలెట్లకు నల్లా కనెక్షన్లు ఇచ్చి వదిలేశారు. నీళ్లే రావడం లేదు? ఏం చేస్తున్నారు? గేమ్స్ పీరియడ్ లో విద్యార్థులకు ఆటలు ఆడిపించడం లేదట. ఆట వస్తువులు ఇవ్వడం లేదని చెబుతున్నారు. ఇన్ని సమస్యలుంటే మీరేం చేస్తున్నారు?అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము కొత్తగా వచ్చామని, ఆ సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని స్టాఫ్ చెప్పడంతో... మరి బాధ్యులైన పాతవాళ్లపై చర్యలు ఎందుకు తీసుకోకూడదనే ఆలోచించాలని కలెక్టర్ కు



సూచించారు. ఇది తొలిసారి కాబట్టి వదలేస్తున్నానని, ఇకపై అట్లా జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. అవసరమైతే రాబోయే రోజుల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహిస్తానని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి గురువారం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను సందర్శించిన బండి సంజయ్ ప్రతి తరగతి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. ఆ తరువాత 2022లో కనీసం 20 శాతం ఎస్టీ జనాభా కలిగిన ప్రాంతాల్లో ఏకలవ్య మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని సంకల్పించారనీ అన్నారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా 728 ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేస్తే... ప్రస్తుతం 410 స్కూల్స్ లో విద్యాబోధన కొనసాగుతోంది. అందులో భాగంగా కరీంనగర్ పార్లమెట్ నియోజకవర్గ పరిధిలోని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కోనరావుపేట మరిమడ్లలో, ఎల్లారెడ్డి మండలం దూమాలలో ఒక్కోటి చొప్పున ఏకలవ్య స్కూల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ పాఠశాలల్లో ఆధునిక సౌకర్యాలను సమకూర్చడంతోపాటు కాంప్రహెన్సివ్ కరిక్యులమ్ (సమగ్ర పాఠ్యాంశాలు)ను రూపొందించారు అని అన్నారు. ఆదవి బిడ్డలకు కూడా నగరాలు, పట్టణాల్లో మాదిరిగా అన్ని సౌకర్యాలతో అత్యాధునికమైన కార్పొరేట్ విద్యను అందించాలనే గొప్ప ఆశయంతో నరేంద్రమోదీ గారు ఈ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ను ఏర్పాటు చేశారు. అందుకు కావాల్సినన్ని నిధులను కూడా ఖర్చు చేస్తున్నారు. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి ఎట్లా ఉంది? ఆశించిన ఫలితం నెరవేరుతోందా? విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందు తున్నాయా? మెరుగైన విద్యను అందిసు న్నారా? లేదా? ఇంకా విద్యార్థులకున్న సమస్యలేమిటి? వారు ఇంకా ఏం కోరుకుం టున్నారు? ఏమైనా డ్రాపవుట్స్ ఉన్నాయా? అనే అంశాలపై తెలుసుకోవాలని మోదీగారు ఆదేశించడంతో ఈరోజు ఈ పాఠశాలలకు రావడం జరిగింది. అధికారులు, విద్యార్థులు చెప్పిన విషయాలన్నీ నోట్ చేసుకున్నాం. ఆశించిన ఫలితాలు అందుతున్నాయనే భావన కలుగుతోంది. అయితే మరింత మెరుగైన విద్యను అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని అన్నారు.

## పాఠశాలలో మొక్కలు నాటిన విద్యార్థులు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధి లోని ఇప్పల నర్సింగాపూర్ లోని ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా గురువారం పిల్లలు మొక్కలు నాటారు. స్వచ్ఛ హుజురాబాద్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరిశుభ్రత పై మున్సిపల్ అధికారులు అవగాహన కల్పించారు. అనంతరం ఉపాధ్యాయులు పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. స్మశాన వాటిక యందు పేరుకు పోయిన చెత్తను, పిచ్చి మొక్కలను పురపాలక సంఘ పారిశుద్ధ్య సిబ్బంది తొలగించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ యం. కిషన్ రావు, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ పి. వినయ్, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పురపాలక సంఘ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేటీఆర్ ను కలిసిన అమ్మ ప్రొడక్షన్స్ టీమ్

**సూర్య, వీణవంక**



అమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్ పై తెరకెక్కుతున్న "ది కాప్" సినిమా విశేషాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని హైదరాబాద్ లోని తన నివాసం లో మర్యాదపూర్వకంగా దర్శకుడు జిఎస్ గౌతంకృష్ణ, నిర్మాత సతీష్ నిమ్మల కలిశారు. కాగా కేటీఆర్ తో సినిమా విషయంపై చర్చించారు. వీణవంక మండలం బేతిగల్ గ్రామనికి చెందిన దర్శకుడు జిఎస్ గౌతంకృష్ణ అమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్న " ది కాప్ " సినిమా త్వరలోనే విడుదల కానుంది. టిజర్ విడుదలకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ చొరవ తీసుకొని కేటీఆర్ ను కల్పించారు. సినిమా బడ్జెట్, సినిమా చిత్రీకరణ సన్నివేశాలు, తదితర విషయాలు తెలుసుకొని ఈ సందర్భంగా త్వరలోనే హైదరాబాద్ లో టీజర్ ఫంక్షన్ కు, కేటీఆర్ ని ఆహ్వానించినట్లు దర్శకుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడి రాజశేఖర్ రెడ్డి, అమ్మ ప్రొడక్షన్స్ మేనేజర్ వెంకటేష్ నిమ్మల, ముక్క కార్తీక్ సోషల్ మీడియా ఇంచార్జ్ గొట్టె రాకేష్, లైటింగ్ ఇంచార్జ్ పోతుల రమేష్, శ్రీరాం టోనీ, జక్కె విష్ణు, నటీనటులు వడ్లూరి సర్వేశ్వర్, వెంకట్ మల్లన్న, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య, వీణవంక**



వీణవంక మండల ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పిఆర్టీయు టిఎస్ వీణవంక మండల శాఖ అధ్యక్షుడిగా యుపిఎస్ మల్లా రెడ్డిపల్లె కు చెందిన టి. అనిల్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు పంజాల కృష్ణమూర్తి, తిప్పని వెంకట్, రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా శాఖ అధ్యక్షులు అయిలేని కరుణాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్రి జైపాల్ రెడ్డి లు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రాచర్ల సంపత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కరుణాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నూతన నియామకం

**సూర్య కరీంనగర్ టౌన్**



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన జిల్లా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సంఘం యొక్క విస్తరణ చేస్తూ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా చొప్పదండి నియోజకవర్గం చెందిన బూత్కూరి కాంతని నియమిస్తూ జిల్లా కార్యాలయంలో నియామకపత్రం జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల మహేందర్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపోవడంలో తన వంతు పాత్ర పోషించాలని, సంఘ నియమ నిబంధనలకు అనుకూలంగా కట్టుబడి పని చేస్తూ సంఘాన్ని బలోపేతం చేయడంలో తమ వంతు కీలక పాత్ర పోషించాలని సూచించారు. అంతే కాకుండా ఈ నిచ్చెన మెట్ల వ్యవస్థలో అణచివేయబడుతున్న కులాల తరపున ప్రశ్నించే గొంతుకగా మన గళం వినిపించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి , సంఘ నాయకులు కొయ్యడ మురళి, వేల్పుల అనూష, జాడి మల్లేశం, శారద, చెరుకు జనార్ధన్ , నాగభూషణం, బూత్కూరు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస పెన్షన్ ఐదు వేలకు పెంచాలి

### -భారతీయ మజ్దూర్ సంఘ్

**సూర్య కరీంనగర్ టౌన్**



భారతీయ మజ్దూర్ సంఘ్ (బి ఎం ఎస్ ) ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన అన్ని పిఎఫ్ కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమం లో భాగంగా గురువారం కరీంనగర్లోని స్థానిక పిఎఫ్ కార్యలయం ముందు బిఎంఎస్ కరీంనగర్ జిల్లా శాఖ ధర్నా కార్యక్రమం చేపట్టింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఎంఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు మోత్కూరి సుదీర్ కుమార్ మాట్లాడుతూ కార్మికులు ఇంతకుముందు కనీస పెన్షన్ 100రూ లోపు మాత్రమే వచ్చేదని, బిఎంఎస్ పోరాటం తోనే 1000 రూ..లకు పెంచడం జరిగిందన్నారు. ,ప్రస్తుత పరిస్థితుల్లో ఈపీఎఫ్ పెన్షన్ దారులు దిక్కుతోచని విధంగా ఉన్నందున బిఎంఎస్ ఆధ్వర్యంలో పిఎఫ్ కార్యాలయాల ముందు ధర్నా చేసి పిఎఫ్ కమిషన్ ద్వారా ప్రధానమంత్రి దృష్టికి డిమాండ్లను తెలియజేయడం జరుగుతుందన్నారు. -సుప్రీం కోర్టు ద్వారా ఆదేశాల ప్రకారం అధిక పెన్షన్ వెంటనే చెల్లించాలనీ, కనీస పెన్షన్ 1000 నుండి 5000 కి పెంచాలనీ, -ఈపీఎఫ్ పెన్షన్ కు డి ఎ అమలు చేయాలనీ, -ఈపీఎఫ్ 95 పెన్షనర్ల కు ఆయుష్మాన్ భారత్ ద్వారా వైద్య సౌకర్యాలు కల్పించాలనీ వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్ర్యమంలో బి.ఎం.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్,జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పసుల శ్రవణ్,తొర్తి శ్రీనివాస్,రేణికుంట శంకర్,నక్క అరుణ్,కమల,సంద్య,జ్యోతి,రేఖ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదులో భాగంగా ప్రత్యేక పర్యటన

**సూర్య, వీణవంక**



బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సభ్యత్వ నమోదు పరిశీలకులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సుహాసిని రెడ్డి ప్రత్యేక పర్యటన చేసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. కాగా ఈ సభ్యత్వ నమోదును పరిశీలించి బూత్ అధ్యక్షులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు జిల్లా కో కన్వీనర్ నరసింహ రాజు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మిరెడ్డి, మండల సభ్యత్వ కన్వీనర్ పుప్పాల రఘు, కో కన్వీనర్లు సంపత్ రావు, సదానందం, మల్లారెడ్డి, గణపతి, భాస్కర్, దేవేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజు, శివయ్య, శ్రీనివాస్, రమణ రెడ్డి, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్, మాధవి, రాజిరెడ్డి, శివ, అజయ్, సదానందం, నాని, అనిల్, దేవేంద్ర చారి, శ్రీనివాస్, శ్రీనివాస్, కోమల్ రెడ్డి, గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

**సూర్య, హుజురాబాద్**




రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి నాయకుల పై చర్యలు తీసుకోవాలని గురువారం కాంగ్రెస్ నాయకులు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి నాయకులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్, పలువురు నాయకులు రాహుల్ గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. బిజెపి కేంద్ర మంత్రి రణ్వీర్ బిట్టు, బిజెపి ఎమ్మెల్యే తన్విందర్ సింగ్, శివసేనా, ఏక్ నాథ్ సిండే వర్గం, ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ లపై కేసులు నమోదు చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొల్లూరి కిరణ్ కుమార్, సొల్లు బాబు, మేకల తిరుపతి, యేముల పుష్పలత, లంకదాసరి లావణ్య, అఫ్సర్, మిడిదొడ్డి రాజు, కొలిపాక శంకర్, సాయిల్ల రాజు, చల్లూరి రాహుల్, గంట కిరణ్ రెడ్డి, వాసాల శ్రీనివాస్, సమ్మెట సంపత్, సదానందం, ఈరెల్లి సమ్మయ్య, సునిత, సొల్లు సునిత తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కాంస్య విగ్రహం అందజేత

**సూర్య, హుజురాబాద్**



తన తల్లి స్వర్గీయ రావుల సుశీలమ్మ జ్ఞాపకార్థము ఆమె కుమారుడు రావుల రమణాచారి, మనుమలు స్వగ్రామం సైదాపూర్ మండలం ఎలబోతారం గ్రామంలో నెలకొల్పడానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని అందజేశారు. గురువారం హుజురాబాద్ లో సుశీలమ్మ పెద్దకర్మ జరగగా నాయకులకు వారు విగ్రహాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బిజెపి ఓబీసీ జిల్లా నాయకులు రావుల వేణు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పాడి గేదె అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామంకు చెందిన మ్యాక శ్రీనివాస్ తండ్రి రాజయ్య అనే కౌలు రైతు అప్పుల బాధతో గత సంవత్సరం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. రైతు ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను కలుస్తున్న సందర్భంలో ఈ కుటుంబ పరిస్థితులు చూసి వారికి జీవనోపాధి కోసం రైతు స్వరాజ్య వేదిక రాష్ట్రం కో ఆర్డినేటర్లు బి. కొండల్ రెడ్డి, ముక్క ఐలన్న సమన్వయంతో ఐ ఫర్ ఫార్మర్ సంస్థ నుండి 40 వేల ఆర్థిక సహాయంతో పాడి ఆవును అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు స్వరాజ్య వేదిక కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు కన్నూరి సదానందం, రాచపల్లి సమ్మయ్య, ఇంజం చైతన్యలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 20 సెప్టెంబర్ 2024




# అవినీతికి అడ్డా చందుర్తి గడ్డా

**- ప్రతి శాఖలోనూ అవినీతి ఆరోపణలే**

**- ఒక్కొక్కటిగా బయటకు వస్తున్న అవినీతి ఆరోపణలు**



**సూర్య చందుర్తి**

అవినీతికి అడ్డాగా చందుర్తి మండలం అని చెప్పుకోవచ్చు చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి ఆరోపణలు వెలుగుచున్నాయి తాజాగా సింగిల్ విండో కార్యాలయంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొని సింగల్ విండోస్ సీఈవో గంగారెడ్డి సస్పెండ్ అయిన విషయం తెలిసింది దానిపై విచారణ కొనసాగుతుండగానే అతిపెద్ద కార్యాలయమైన తాసిల్దార్ కార్యాలయంలో ముడుపులు తీసుకుని అక్రమంగా పట్టా చేశారంటూ పలువురు కోర్టును ఆశ్రయించగా ఇక్కడి నుండి బదిలీపై వెళ్లినటతాసిల్దార్ పై వేటు పడింది ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి కార్యాలయంలోనూ అవినీతి ఆరోపణలు ఉన్నాయని పలువురు నాయకులు ఆరోపిస్తున్నారు మండల పరిషత్ అనుసంధానంలో కొనసాగుతున్న ఉపాధి హామీ శాఖలో కూడా అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ కూలీల డబ్బులు చెల్లించకుండా బినామీ పేర్లతో లక్షలాది రూపాయలను దుర్వినియోగానికి పాల్పడిన టెక్నికల్ అసిస్టెంట్ రంజిత్ ను ఉపాధి కూలీలే నిలదీసి ఆయనపై ఆరోపణలు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా అలాగే కొనసాగించడం మండలంలో ఉద్యోగులకు వరంగా మారిందిఅని గత ప్రభుత్వంలో గొర్ల పంపిణీ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి ప్రమేయం లేకుండానే కొందరు నాయకులు పై అధికారుల అండదండలతో కొంతమంది బినామీ పేర్ల మీద గొర్లను తెచ్చుకుంటున్నామని చెప్పి నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు మండల నాయకులు ఆరోపిస్తున్నారు గత ప్రభుత్వ ఆయాంలోనే ప్రభుత్వము సబ్సిడీపై యంత్రాలను యంత్ర సామాగ్రిని సమకూర్చగా మండల వ్యవసాయ అధికారి ప్రమేయం లేకుండానే నాయకులు ఆట్టి నిధుల దుర్విని పాల్పడి ఉంటారని రైతులు ఆరోపిస్తున్నారు ఇలా ప్రతి శాఖలోని అవినీతి ఆరోపణలు ఉన్నాయని ప్రతి శాఖ పైన ప్రణాళిక బద్ధంగా విచారణ చేపట్టి అవినీతిని బయటకు తీసి ఇక ముందుఅవినీతి జరగకుండా మండల అభివృద్ధికి పాల్పడితే బాగుంటుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్ల నియామకం

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో 19 మంది ప్రొఫెసర్లను గురువారం కాంట్రాక్టు పద్ధతిలో నియమించారు. మొత్తం 69 ప్రొఫెసర్ పోస్టులను కాంట్రాక్టు పద్ధతిలో నియమించేందుకు ఇటీవల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆధ్వర్యంలోని కమిటీ దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ మేరకు గురువారం మెడికల్ కళాశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ అధ్యక్షుడిగా,అడిషనల్ కలెక్టర్ కీమ్యా నాయక్ వైస్ చైర్మన్ గా, ప్రిన్సిపల్ జిఎంసి లక్ష్మీనారాయణ కన్వీనర్ గా, సూపరిండెంట్ జి జి హెచ్ రాజన్న సిరిసిల్ల మెంబర్లుగా,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం వసంత్ రావు ,ఎంప్లాయిమెంట్ ఆఫీసర్, మెడికల్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్, కరి కులం కమిటీ మెంబర్ జి ఎం సి లతో కూడిన కమిటీ ఇంటర్వ్యూలు చేపట్టింది. కాంట్రాక్టు పద్ధతిలో మొత్తం 69 పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానించగా 19 మంది అభ్యర్థులు మాత్రమే గురువారం హాజరయ్యారు. హాజరైన వారి నుండి కమిటీ ఆధ్వర్యంలో 2 ప్రొఫెసర్లు,1 అసోసియేట్ ప్రొఫెసర్,10 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 6 మంది సీనియర్ రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ లను కాంట్రాక్టు పద్ధతిలో నియమించారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన బిఆర్ఎస్ విద్యార్థి విభాగం

**సూర్య సిరిసిల్ల టౌన్**



భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పాఠశాల సందర్శనలో భాగంగా పట్టణంలోని చంద్రంపేట ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల,అధ్యాపక బృందంతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. పాఠశాల పర్యాయక ప్రాంతాన్ని సందర్శించి విద్యార్థుల మధ్యాహ్న భోజనం పథకం,మెనును పరిశీలించడం జరిగిందన్నారు.విద్యార్థుల సమస్యలను బిఆర్ఎస్ విద్యార్థి విభాగం దృష్టికి తీసుకురావాలని వాటిని ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్,నాయకులు కోడం వెంకటేష్, నరేష్ భాను, సాయి, తిరుపతి, శ్రీని వాస్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు

## బూత్ అధ్యక్షుడికి బండి సంజయ్ సన్మానం

**సూర్య గంభీరావుపేట**



పార్లమెంట్ ఎన్నికలలో గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో 80 శాతం పోలింగ్ జరగగా బిజెపి పార్టీకి అత్యధికంగా ఓట్లు రావడం పట్ల కరీంనగర్ రేకుర్తి శుభం కన్వెన్షన్ హాలులో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముచ్చర్ల గ్రామ భూత్ అధ్యక్షుడు కావేటి దుర్గేష్ యాదవ్ ను అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. బిజెపి నాయకులకు కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటామని బండి సంజయ్ అన్నారు.ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి రవీందర్ ఆంజనేయులు సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**సూర్య గంభీరావుపేట**



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. గంభీరావుపేట మండలం దోసలగూడెం కాలనీకి చెందిన బరిగేలా కిషన్ (40) అనే వ్యక్తి 45 రోజుల క్రితం కామారెడ్డి జిల్లా మాచారెడ్డి కి వెళ్లి తిరిగి వస్తుండగా నర్మాల గ్రామ శివారులో దుబ్బాక- కామారెడ్డి ప్రధాన మార్గంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలయ్యాడు.వెంటనే స్థానికులు సిరిసిల్లకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. అక్కడి నుండి నిజామాబాదుకు తరలించారు. నిజామాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య సుమలత కుమారుడు ఉన్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని బంధువులు గ్రామస్తులు కోరుతున్నారు.

## పంచాయతీ ఎన్నికలపై రాజకీయ పార్టీలతో సమావేశం

**- ఎంపీడీవో జయ శిల**

**సూర్య బోయినపల్లి**



గ్రామ పంచాయతి ఎన్నికలకు సంభందించిన ఓటర్ల జాబితా గ్రామ పంచాయతిల వార్డుల వారిగా నోటీసు బోర్డులపై ప్రచురించిన ఓటర్ లిస్టులలో అభ్యంతరములు వాటిపై అవగాహన కల్పించుటకు బోయినిపల్లి మండలములోని అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, కార్యదర్సులులతో మండల ప్రజా పరిషత్ బోయినిపల్లి, కార్యాలయములో యం పి డి ఓ బీమా జయశీల ఆధ్వర్యంలో అవగాహనా కల్పించరు. కార్యక్రమంలో యం పి ఓ శ్రీ శ్రీధర్, జి రవీందర్, పర్యవేక్షకులు, జి సురేష్ కుమార్, సీనియర్ సహాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులను గురువారం పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన 2 లక్షల రుణమాఫీ రైతులకు ఇచ్చిన హామీని ఎలాంటి షరతులు లేకుండావేంటనే అమలు చేసి రైతుల ఖాతాల్లో వేయ్యాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు ఆదేశాల మేరకు గురువారం హైదరాబాద్ లోని ప్రజా భవన్ ముట్టడి కి వెళ్తున్న కోనరావుపేట మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, కొలనూర్ ప్యాక్స్ చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య మాజీ సర్పంచ్ వంశీకృష్ణ రావులను మార్గమధ్యలో అరెస్ట్ చేసి స్థానిక పోలిస్ స్టేషన్‌కు తరలించారు.

## బూరుగుపల్లిలో పోషన్ అభియాన్

**సూర్యా బోయినపల్లి**



పోషణ అభియాన్‌లో భాగంగా బోయి న్పల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో అంగన్వాడీ సెంటర్లో గర్భిణీ బాలింతలు 0-6 సంవత్సరాల పిల్లలు 10-19 సంవత్సరాలలోపు బాలికలకు బ్లడ్ టెస్ట్ చేయడం జరిగింది.ఈ కార్యక్ర మానికి ఎంపీడీవో జయశీల , సూపర్వైజర్ నిర్మల , ఏఎన్ఎమ్ శ్యామల స్కూల్ టీచర్ శ్రీకాంత్ , సెక్రెటరీ శ్రీకాంత్ , ఆశ,అంగన్వాడీ టీచర్లు పుష్పలత,రాజేశ్వరి ఆయాలు, పిల్లలు, తల్లులు హాజరైనారు.

## బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్

**సూర్య గంభీరావుపేట**



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీ మాట నిలబెట్టుకోవాలని రైతులు చలో ప్రజాభవన్‌కు పిలుపు నివ్వడంతో గురువారం తెల్లవారుజామున గంభీరావుపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ మాజీ ఎంపీటీసీ ఎగదండి స్వామి ఇరిగి సందీప్ లను అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను రైతు సంఘాల నాయకులను బిఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించటం సమంజసం కాదన్నారు. అధికారంలోకి రాగానే ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి మోసం చేసినందుకే రైతులు ఆందోళన చెందుతున్నారని వెంటనే అందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలు హామీలకే తప్ప అమలు కావడం లేదని ఆరోపించారు.

## మృతురాలి కుటుంబసభ్యులు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య బోయినపల్లి**



బోయినిపల్లి మండలంలో బిఆర్ఎస్ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు జెరిపోతుల నాగరాజు తల్లి రాజవ్వ అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబ సభ్యులను మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెంపాక కొండయ్య, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్జు, మండల బిఆర్ఎస్ నాయకులు, గుంటి శంకర్, నిమ్మ శ్రీనివాస రెడ్డి, రాములు,సోషల్ మీడియా కన్వీనర్ కమల్ గౌడ్,మండల బిసి సెల్ అధ్యక్షులు గురిజాల కోటి,భీమానాతుని రమేష్, నల్లగొండ అనిల్ కుమార్, బోయిని రాజు, బొజ్జ ప్రభాకర్,సుధాకర్,శేఖర్, లచ్చయ్య, శ్రీ రాములు, మధు, తదితరులు ఉన్నారు.

## ఎస్జీఎఫ్ గేమ్స్ ప్రారంభం

**సూర్య వేములవాడ**



వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఎస్జీఎఫ్ గేమ్స్ కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నూకలమర్రి ప్రధానోపాధ్యాయులు సదానందం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో క్రీడలలో పాల్గొని, జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో మండల ఎస్ జి ఎఫ్ కన్వీనర్ రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు జ్యోతి, రవీందర్రావు, రవీందర్ రావు, హమీద్, శ్రీనివాస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ్ సర్వేక్షన్ లో మెరుగైన ర్యాంకు కోసం నగర ప్రజలు సహకారం అందించాలి

## - కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ - పారిశుధ్య పనులను తనిఖీ చేసి... స్వచ్ఛతా ర్యాలీలో పాల్గొన్న కమీషనర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నగరపాలక సంస్థకు స్వచ్ఛ్ సర్వేక్షన్ లో మెరుగైన ర్యాంకు కోసం నగర ప్రజలు సహకారం అందించాలని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ పిలుపు నిచ్చారు. 2024 స్వచ్ఛ్ సర్వేక్షన్ లో బాగంగా కరీంనగర్ లో గురువారం రోజు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 17,35,39 డివిజన్ లలో పర్యటించి పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. నగరపాలక సంస్థ పారిశుధ్య విభాగం ఆద్వర్యంలో చేపట్టిన స్వచ్ఛతా ర్యాలీని ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. మొదటగా సంబంధిత డివిజన్ లలో పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. పారిశుధ్య కార్మీకుల హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. అనంతరం 35 వ డివిజన్ పరిదిలోని సప్తగిరి కాలనీ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. స్థానిక కార్పోరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డితో కలిసి స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కను నాటి... స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో ఏర్పాటు చేసిన ఈ క్లాస్ రూంను తనిఖీ చేసి పరిశీలించారు. పాఠశాల విద్యార్థులను డిజిటల్ విద్యా విధానం పై వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ క్లాస్ రూం ద్వారా జరుగుతున్న బోధన విదానాన్ని ఉపాధ్యాయులను అడిగి




తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త పొడి చెత్త సెగ్రిగేషన్, డ్రై వేస్ట్ రిసోర్స్ సెంటర్స్, వర్మికాంపోస్టు, స్వచ్ఛ్ సర్వేక్షన్ పరిక్ష తదితరులు అంశాలను విద్యార్థులకు వివరిస్తూ... అవగాహన పరిచారు. ఈ సందర్భంగా కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు పరిశుభ్రతను కూడ అలవర్చుకోవాలన్నారు. మీ తల్లిదండ్రులకు స్వచ్ఛత, పరిసరాల పరిశుభ్రత, తడి, పొడి చెత్తను వేరు చేయడం, ఇంట్లోనే వర్మికాంపోస్టు తయారు చేయడం తదితర అంశాల పై అవగాహన పర్చాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులు మీ నివాస గృహాలు, పాఠశాలతో పాటు నగరాన్ని కూడ పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని కోరారు. చెత్తను రోడ్ల పై వేయకుండ చెత్త బుట్టలోనే వేయాలని తెలిపారు. వచ్చే స్వచ్ఛ్ సర్వేక్షన్ పరిక్షలో నగరానికి మెరుగైన ర్యాంకు వచ్చేలే విద్యార్థిని విద్యార్థులు కూడ తమ వంతు కృషిని అందించాలన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో బాగస్వములు కావాలని పిలుపు నిచ్చారు. కరీంనగర్ నగర ప్రజలు మీ డివిజన్లలో పరిసరాలను, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి రోజు తడి పొడి చెత్తను వేరు చేసి వేరు వేరు బట్టల్లో నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మీకులకు అందించాలన్నారు. అవసరమైతే తడి చెత్తతో మీ ఇంటి పరిసర ప్రాంతంలో వర్మికాంపోస్టు ఫిట్ ఏర్పాటు చేసి... జీవఎరువును తయారు చేయాలని పిలుపు నిచ్చారు. కాంపోస్ట్ ఎరువును ఇంట్లో పూలు, కూరగాయల మొక్కలు వేస్కోవాలన్నారు. నగరపాలక సంస్థ చేపట్టే ప్రతి స్వచ్ఛత కార్యక్రమంలో బాగస్వాములై పూర్తి స్థాయి అవగాహన పెంచుకొవాలని అన్నారు. స్వచ్ఛ్ సర్వేక్షన్ 2024 మెరుగైన ర్యాంకు వచ్చేలా ప్రజలు కృషి చేయాలని కోరారు. గత స్వచ్ఛ్ సర్వేక్షన్ ర్యాంకులో పోల్చితే ఈ సంవత్సరం ఇంకా మంచి ర్యాంకు నగరపాలక సంస్థ సాదించేసా మీ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, సానిటేషన్ సూపర్ వైజర్ రాజ మనోహార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ స్వామీ ఎస్సై వెంకన్న, పారిశుధ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎంఎల్సి అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మద్దతు తెలిపిన తెలంగాణ రాష్ట్ర రెడ్డి జె.ఏ.సి.

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి ప్రముఖ విద్యావేత్త అని, విద్యారంగానికి మార్గదర్శకులని తెలంగాణ రాష్ట్ర రెడ్డి జె.ఏ.సి ప్రతినిధులు ఎ. రాంరెడ్డి, పి.రాంరెడ్డి, శ్రీధర్ రెడ్డి, చుక్కారెడ్డి తదితరులు వారిని కలిసి మద్దతు తెలిపినారు. తెలంగాణలోని విద్యారంగం దేశ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందినదని, విద్యార్థులకు తక్కువ ఫీజులో నాణ్యతమైన విద్యనందిస్తూ అగ్రగామిగా కొనసాగుతుండడం చాలా హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఒక గొప్ప విద్యావేత్త, సౌమ్యశీలైన వారిని రాబోయే పట్టభద్రుల ఎంఎల్సి ఎన్నికలలో అత్యధిక మెజార్టితో గెలిపించి విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు.ఎంఎల్సి అభ్యర్థి డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యావేత్తగా పూర్తిగా అవగాహన కలవాడినని, పట్టభద్రుల సమస్యలు తెలిసినవాడిగా తనని ఎంఎల్సి గా గెలిపించాలని కోరారు. పట్టభద్రులకు అన్ని విషయాల్లో ముఖ్యంగా ప్రభుత్వ నియమకాల్లో ప్రాధాన్యం కలిపించే విధంగా కృషి చేస్తానని చెప్పారు.ఈ ముఖాముఖిలో భాగంగా ప్రతినిధులందరూ వారిని అభినందించి ఘన విజయం సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, కరీంనగర్ రెడ్డి జె.ఎ.సి. సభ్యులు పాల్గోన్నారు.

# భూ సేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సింగరేణి క్రింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సింగరేణి పరిధిలో పెండింగ్ భూ సేకరణపై అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ మాట్లాడుతూ సింగరేణికి సంబంధించి బుధవారం పేట గ్రామంలో 88 ఎకరాలు భూసేకరణ చేసి సింగరేణికి అప్పగించాల్సిన అవసరం ఉందని, అక్కడ భూ సేకరణకు సంబంధించి రికార్డుల అంశంలో సమస్యలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. బుధవారం పేట గ్రామంలో సర్వే నిర్వహించి భూసేకరణ సమస్యలను నెలరోజుల వ్యవధిలో పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో మంథని ఆర్డీఓ హనుమా నాయక్, సింగరేణి, , రెవెన్యూ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# “పల్లె ధావఖానా” నిర్మించారు... వదిలేశారు...!

## -దమ్మన్నపేటలో ప్రారంబానికి నోచుకోని పల్లె ధావఖానా...? -భవనం పూర్తయినా అందని వైద్య సేవలు

## -ఇబ్బందులు పడుతున్న పల్లె ప్రజలు

**సూర్య గంభీరావుపేట**

పల్లె ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం గ్రామాలలో పల్లె దావఖానాలు నిర్మించి, ప్రారంభించిన నేటికీ వినియోగంలోకి రావడంలేదు. దీంతో పేద పల్లెప్రజలు నానా అవస్థలుపడుతున్నారు. ఫలితంగా గంభీరావుపేట మండలం దమ్మన్న పేటలో పల్లె దావఖానా భవనం నిర్మించి, ప్రారంబానికి మాత్రం నోచుకోవడం లేదు. మండలకేంద్రంలో దావఖానా ప్రారంభించిన వినియోగంలోకి రాలేదు. లక్షలు వెచ్చించి నిర్మించిన భవనాలు వినియోగంలోకి రాకపోవడంతో తమ గ్రామాలలో ఆరోగ్య ఉపకేంద్రం (పల్లె దావఖానా )నిర్మించి ప్రారంబిస్తారని తొందరగా వైద్యం



చేస్తారని తమకు దూరబారం తగ్గిందని భావించిన వృద్ధులు, వికలాంగులు ప్రజలకు నిరాశే మిగిలింది. నిర్మించి చాలా రోజులవుతున్న ప్రారంబానికి మాత్రం నోచుకోవడం లేదని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నిర్మించి వదిలేసినా భవనాన్ని తొందరగా ప్రారంభించిత్వరగా వినియోగంలోకి తీసుకు రావాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**-వినియోగంలోకి తీసుకురావాలి.**



మా గ్రామంలో ఏడాది క్రితం నిర్మించిన పల్లె ద్రావకాన ప్రారంభం కాకపోవడంతో వైద్య సేవలు అందకుండా పోతున్నాయి. వృద్ధులు వికలాంగులకు స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. వ్యాధుల బారిన పడిన తమకు సకాలంలో వైద్య అందక ఏ చిన్న జబ్బు వచ్చినా 5కిలోమీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రానికి వెళ్లాల్సి వస్తోంది.ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత శాఖ అధికారులు స్పందించివైద్య సేవలు అందించాలి.

**-అజ్మీరా భాస్కర్ నాయక్,దమ్మన్నపేట**

# పండుగలను సామరస్యంగా జరుపుకోవాలి.

## -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజలందరూ పండుగలను సామరస్యంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా పెద్దపల్లి పట్టణంలో ముస్లిం సోదరులు నిర్వహించిన ర్యాలీ కోసం ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను పెద్దపల్లి డిసిపి చేతన, ఇతర పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు. ర్యాలీ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. సోమవారం నిర్వహించిన గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణం లో గణేష్ నిమజ్జనం పూర్తి చేయడంలో పోలీసులు సక్సెస్ అయ్యారని అదే స్ఫూర్తితో మిలాద్ ఉన్ నబి ర్యాలీలను కూడా శాంతియుత వాతావరణం లో నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు చేసి ర్యాలీలు నిర్వహించే నిర్వాహకులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ ర్యాలీ తీసే మార్గాల్లో ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ సీఐ ప్రవీణ్ కుమార్ ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్ ఎస్ఐ లు ఉన్నారు.

# ఖరీఫ్ సీజన్లో ధాన్యము మద్దతు ధర 2320

## - జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**సూర్య జిగిత్యాల**

రాబోయే ఖరీఫ్ 2024-25 సీజన్లో వరిధాన్యం కొనుగోలుకి సంభందించి మద్దతు ధరను 2320 గా నిర్ణయించినట్లు జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తెలిపారు. వివిధ శాఖల అధికారులతో గురువారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన సమావేశములో జిల్లా కలెక్టర్ సూచనలు ఇస్తూ ఖరీఫ్ 2024-25 సీజన్ లో మద్దతు ధర ఒక క్వింటాళు గ్రేడ్- ఏ రకానికి గాను రూ. 2320/-, కామన్ రకానికి గాను రూ.2300/- గా ప్రభుత్వం నిర్ణయించిందని, కొనుగోలు కేంద్రంలో సరిపడా ప్యాడి క్లీనింగ్ మెషిన్స్ అందుబాటులో ఉంచాలని, టోకెన్ పద్దతి పాటించాలని, రైతులకు సరిపడు టార్పాలిన్ కవర్స్ అందుబాటులో ఉంచాలని, ఏరోజుకు ఆ రోజు ధాన్యం నాణ్యత పరీక్షించి రికార్డులో నమోదు చేయాలనీ తెలిపారు. సన్నరకం, దొడ్డురకం వడ్లను గుర్తించుటకు గాను గ్రెయిన్ కాలిపర్స్ (సన్న వరి



గుర్తింపు కోసం డయల్ మైక్రో మీటర్) ప్రతి కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉంచుకోవాలని సంభందిత శాఖల అధికారులని ఆదేశించినారు.ప్రతి కొనుగోలు కేంద్రాల లో సరిపడా హమాలీలను ముందుగానే సమకూ ర్చుకోవాలని అదేవిదంగా ప్రతి రైస్ మిల్లులో కూడా ఎక్కువ సంఖ్యలో హమలిలను సమకుర్చుకోని ఎప్పటికప్పుడు మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన దిగుమతి చేసుకో వాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం నాణ్యత ప్రమాణాలతో లేకపోతే సంబ ంధిత పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బందికి సమా చారము ఇవ్వాలని సూచించారు. అదే విధంగా ధాన్యం నిల్వ చేయుటకు సరిపడా గోదాములని ఏర్పాటు చేసుకోవాలని వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వెంటనే రైస్ మిల్లులకి తరలించి సకాలంలో రైతులకు వారి వారి ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశములో జిల్లా అదనపు కలెక్టర్ గారు, జిల్లా పౌరసరఫరాల అధికారి , జిల్లా మేనేజర్ పౌర సరఫరా సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా సహకార శాఖ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా సహాయ కమీషనర్ లేబర్ డిపార్టు మెంటు , జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి, జిల్లా రవాణా శాఖ అధికారి , పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో శేఖర్ రావుకు ట్రస్మా నాయకుల మద్దతు

**సూర్య, హుజురాబాద్**

త్వరలో జరగబోయే కరీంనగర్ – ఆదిలాబాద్ – నిజామాబాద్– మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, వాల్మీకి విద్యాసంస్థల అధిపతి యాదగిరి శేఖర్ రావుకు ట్రాస్మా నాయకులు తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న యాదగిరి శేఖర్ రావును ట్రస్మా నాయకులు కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ యాదగిరి శేఖర్ రావు కు ఉమ్మడి కరీంనగర్ జిల్లా తో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రైవేట్ విద్యాసంస్థల ప్రయోజనాల కోసం అలుపెరుగని పోరాటం చేశాడని అన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలను వేధిస్తున్న ప్రభుత్వ అధికారుల నుండి కాపాడడం కోసం ప్రభుత్వంతో పోరాటం చేశాడని అన్నారు. కరోనా సమయంలో ప్రభుత్వ పాఠశాలలన్నీ ఆర్థిక సంక్షోభంలో ఉండగా అందులో పని చేస్తున్న లక్షలాది ఉపాధ్యాయులకు ఉపాధి లేక కూరగాయలు అమ్మడం, ఇతర వృత్తులు చేస్తూ పొట్ట పోసుకుంటున్న పరిస్థితులను చూసి అప్పుడున్న సీఎం కేసీఆర్ కు ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల



దయనీయమైన స్థితిని తెలియజేసి వారికి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలకు 2000 రూపాయలు, 25 కిలోల సన్న బియ్యం ఇప్పించాడని అన్నారు. కరోనా సమయంలో చిన్నపాటి సహాయం కూడా ఇతరులు చేయలేని పరిస్థితిలో ఉన్న సమయంలో ప్రభుత్వంతో మాట్లాడి ప్రైవేట్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు, ఆయాలు అటెండర్లు, డ్రైవర్లకు ఇవి లభించాయని వారన్నారు. ఇంతే కాకుండా ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు హెల్త్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదించారని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు తమ గొంతు తమ సమస్యలు చెప్పుకునే అవకాశం ఉండగా కేవలం ప్రైవేట్ రంగంలో పని చేసే వారి సమస్యలు ప్రస్తావించేవారు శాసనమండలిలో ఇప్పటి వరకు లేరని, యాదగిరి శేఖర్ రావును పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో పని చేసే చిరు ఉద్యోగులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు, అందులో పని చేసే ఉద్యోగులు, ఉపాధ్యాయులు, డ్రైవర్లు, ఆయాలు యాదగిరి శేఖర్ రావుకు తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రైవేట్ విద్యాసంస్థల యజమానులకు, అందులో పని చేసే ఉపాధ్యాయుల ప్రయోజనం కోసం పోరాటం చేసిన యాదగిరి శేఖర్ రావు కోసం ట్రస్మా పాఠశాలలన్నీ బహిరంగంగా మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకులు సుంకిశాల సంతోష్ రావు, జిల్లా నాయకులు, హుజురాబాద్ అధ్యక్షులు వి. వెంకటేశ్వర్లు, కార్యదర్శి పి. రవీందర్ రెడ్డి, కోశాధికారి దాసరి కోటేశ్వర్ యాదవ్, మాజీ అధ్యక్షులు బద్దుల రాజ్ కుమార్ యాదవ్, సంపత్ రావు, జిల్లా నాయకులు మాడిశెట్టి ప్రసాద్, పాడి విజయపాల్ రెడ్డి, ఏనుగు మహిపాల్ రెడ్డి, మంచికట్ల గోపాల్, పి. సతీష్, రవీందర్, విన్సెంట్, వెంగళరావు, కిరణ్ కుమార్, తిరుపతి యాదవ్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## పరామర్శ

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలో మరణించిన మోతుకుపల్లి దేవయ్య, వారాల నారాయణల కుటుంబాలను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి గురువారం పరామర్శించారు. వారి వెంట మాజీ కౌన్సిలర్ ముద్రకోల వెంకన్న, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బాల్ రెడ్డి, ఆనంద రావు,కోయినేని బాలయ్య,శ్రీకాంత్ గౌడ్,ఆంజనేయులు, మహేష్, విజయ్ యాదవ్, పొన్నం శ్రీధర్,నవీన్, అక్షయ్,రవి తదితరులు ఉన్నారు.

## పోషకాహారంపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన

**సూర్య వేములవాడ**



వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో గురువారం పోషణ అభియాన్ లో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు, 7 నెలల నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలకు కిశోర బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు రక్తహీనత రాకుండా ఉండడానికి ఎలాంటి పోషకాహారం తీసుకోవాలో పోషకాహార ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్ వాణిశ్రీ, ఏఎనేమ్ సరస్వతి, ఆశ కార్యకర్త మారుత, పంచాయతీ కార్యదర్శి దయానంద్, సీసీ మల్లేశం, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు మంజుల, కార్యదర్శి, ఆకుల రేణ, కోశాధికారి సుమలత, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎలబాకలో రైతు అవగాహన సదస్సు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం ఎలబాక గ్రామంలో ఇండోఫీల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ వారు రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రోడక్ట్ మేనేజర్ మనిషా, ఆర్డీజిఎం సుధాకర్ రెడ్డి, ఏఎఫ్ఎం మహిపాల్ రెడ్డి, డిజిఈ దీపక్ రెడ్డి, డిజీవో అనిల్ కుమార్ లు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా ప్రొడక్ట్ మేనేజర్ మనీషా మాట్లాడుతూ వరిలో వచ్చే సుడిదోమ సమస్యపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ సుడిదోమ సమస్యను ఇండో ఫీల్ కంపెనీ వారి స్కైస్టార్ ఒక ఎకరానికి 133.2 గ్రాములు వాడటం వల్ల సుడిదోమను పూర్తిగా అరికట్టవచ్చని, అదే విధంగా ఇండోఫీల్ కంపెనీ వారి అవతార్, మెర్జర్, స్ప్రింట్ ఇంప్రెషన్ బాన్ గోల్డ్ లాంటి మొదలగు తెగుళ్ల మందులు అనగా పాముపుడ తెగులు, అగ్గి తెగులు, తెగులు మేడ విరుపు మొదలగు అన్ని రకాల తెగుళ్లకు ఏ ఏ మందులు వాడుకోవాలో తెలిపారు. మాడ వీరారెడ్డి, కళ్లెపు దేవేందర్ రెడ్డి, పిల్లి శ్రీనివాస్ యాదవ్ లు సుడి దోమకై స్కైస్టార్ అనే దోమ మందును వాడారు. వారి మాటల్లోనే ఆ యొక్క మందు గొప్పతనాన్ని రైతులకు తెలియజేసారు. ఆ తర్వాత ఆ ఇద్దరు రైతులను శాలువాతో సన్మానించి ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి రైతు సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ముస్లింల మిలాద్ వేడుకలు

**సూర్య శంకరపట్నం**



కేశవపట్నం ముస్లిం యూత్ ఆధ్వర్యంలో గురువారం నాడు మిలాద్ ఉన్ నబి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లింల శాంతి ర్యాలీ కేశవపట్నం మసీదు నుచి బయలుదేరి ఆర్టీసీ బస్టాండ్ వరకు చేరుకున్నారు. మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా ముస్లింలు భారీగా యువకులు ర్యాలీలో పాల్గొన్నారు. ముస్లింల మసీద్ కమిటీ కేశవపట్నం వారు తయారుచేసిన మక్కా మదీనా భారత త్రివర్ణ పతాకంతో అత్యంత ఆకర్షణగా నిలిచింది. మసీదులో భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అనంతరం మసీదుల్లో ప్రార్థనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఖజా మొహీనుద్దీన్, ముస్లిం జేఏసీ కన్వీనర్ సయ్యద్ అరిఫ్, గ్రామ శాఖ అధ్యక్షుడు అరీష్ బేగ్, ఎండి ఇస్మాముద్దీన్, సయ్యద్ అబిద్, అమీర్, సల్లు, ఎండి ఖజా గౌస్, అమన్, రియాజ్, మసీద్ కమిటీ ముస్లిం లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ప్రణవ్ బాబు పరామర్శ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



ఇటీవల వినాయకుడి నవరాత్రోత్సవాలలో సిర్సపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన వంగ వర్షిత్ పటేల్ కుటుంబాన్ని గురువారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు సందర్శించి పరామర్శించారు. వారి కుటుంబానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తిప్పారపు సంపత్ తదితరులు ఉన్నారు.

## రెవెన్యూ సిబ్బందిపై కలెక్టర్ వేటు పడనుందా?

**సూర్య శంకరపట్నం**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల రెవెన్యూ సిబ్బందిపై కలెక్టర్ పమేలా సత్పతి, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు "తాసిల్దార్ ఉప తాసిల్దార్ ల వాగ్వాదం "సూర్య దినపత్రిక లో వార్త వచ్చిన విషయం పాఠకులకు విధితమే ఈ సూర్య దినపత్రిక సంచలనం సృష్టించింది శంకరపట్నం మండలం తాసిల్దార్ కార్యాలయంలో మధ్యాహ్నం సమయానికి అధికారులు ఎవరు లేరు దీంతో పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు వీరి వైఖరిని ప్రజలు అసహ్యించుకుంటున్నారు జిల్లా కలెక్టర్ స్వయంగా రెవెన్యూ సిబ్బందిని పిలిపించుకొని సీరియస్ గా వార్నింగ్ ఇచ్చారు. తాసిల్దార్ -నయాబ్ తాసిల్దార్ తో పాటు మరి కొంతమంది సిబ్బంది కి వేటు వేయనున్నట్లు తెలిసింది. ఇటీవల జరుగుతున్న సంఘటనలు , అసభ్య పాదజాలంతో దూషిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపణలు ప్రతి ఆరోపణలు చేసుకుంటున్నారు దీంతో జిల్లా కలెక్టర్ వేటు వేసేందుకే చూస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఏం చేయాలో అధికారులు ఆలోచిస్తున్నారు రెవెన్యూ సిబ్బందిపై ఇరువర్గాల సమాచార పత్రాలు తీసుకున్నట్లు తెలిసింది జిల్లాలోనే సంచలనం సృష్టిస్తున్న రెవెన్యూ సిబ్బందిపై కలెక్టర్ వేటు వేయనున్నట్లు తెలిసింది ఇంతకుముందు ఏసీబీకి తాసిల్దార్ నరసింహస్వామి పట్టుపడ్డ విషయం పాఠకులకు తెలిసిందే ఆ తర్వాత వచ్చిన కలెక్టర్లు నిఘ వుంచి కొంతమంది రెవెన్యూ సిబ్బంది మీద వేటు వేసిన విషయం పాఠకులకు విదితమే. ఏది ఏమైనాప్పటికీ రెవెన్యూ కార్యాలయంలో ప్రక్షాళన చేయవలసిన ప్రజలు అంటున్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలపై రాజకీయ పార్టీలతో సమావేశం

**సూర్య, ఇల్లందకుంట**



ఓటర్ల జాబితాను గ్రామాల్లో ప్రదర్శించడం లేదని, దీనికి సంబంధించిన అభ్యంతరాలను తీసుకోవడానికి కార్యదర్శులు అందుబాటులో ఉండడంలేదని, ఓటరు నమోదు వివరాలతో కూడిన జాబితా ఎక్కువ మందికి వెళితేనే ఏమైనా తప్పులు తెలుసుకునే వీలుంటుందని, పొరపాట్లను సరిదిద్దుకునే అవకాశాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ వద్ద రాజకీయ పార్టీల ప్రతినిధులు మొరపెట్టుకోవడంతో స్పందించిన కలెక్టర్ జిల్లావ్యాప్తంగా ఎంపీడీవో లు అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించగా దానిలో భాగంగా గురువారం ఇల్లందకుంట మండల ఎంపీడీవో పుల్లయ్య త్వరలో జరిగే గ్రామ పంచాయితీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రాజకీయ పార్టీలు , పంచాయతీ సెక్రటరీలు, బి ఎల్ ఓ లతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామాలలో ఉన్న ఏ ఒక్క ఓటు నిరుపయోగం కాకుండా చూడడం, అలాగే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునే సమయంలో ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సజావుగా ఓటు వేసుకునే వెసులుబాటును తీసుకురావడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య, ఎం పి ఓ రాజేశ్వరరావు, బి ఎల్ ఓ లు, అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సెస్ ఏఈగా కుమారస్వామి బాధ్యతలు స్వీకరణ

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల నూతన సెస్ ఏఈగా కుమారస్వామి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం నూతన కుమారస్వామిని సాదరంగా ఆహ్వానించి శాలువా కప్పి సన్మానించారు. గతంలో సెస్ ఏఈగా ఇక్కడ విధులు నిర్వహించిన మహేష్ బదిలీ కాగా సిరిసిల్లలో విధులు నిర్వహించిన కుమారస్వామి ఏఈగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం మాట్లాడుతూ గ్రామంలో లో–వోల్టేజ్, విద్యుత్ పోల్స్, లూజ్ వైర్లతో ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. సెస్ వినియోగదారులకు ఉత్తమమైన సేవలు అందించాలని, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సెస్ ఏఈ కుమారస్వామికి సూచించారు. ఈ కార్యక్రమంలో సెస్ సిబ్బందిలతో పాటు తదితరులు ఉన్నారు.

## సింగరేణి ప్రాంత ప్రజలకు కంటి పరీక్షలు

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**

2. కంటి పరీక్షలకు భారీ స్పందన డాక్టర్ చైతన్య రెడ్డి నేత్రలయా కంటి హాస్పిటల్ ఆధ్వర్యం లో ఈరోజు జనతా గ్యారేజ్ లో ఉచిత కంటి శిక్షణా శిభీరాన్ని AITUC RG 2 వైస్ ప్రసిడెంట్ జిగురు రవి కార్పొరేటర్ బాధే అంజలి ప్రారంభించారు ఈ ఉచిత శిబిరం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఎంతో కొంత మేలుజారిగిందన్నారు సింగరేణి ప్రాంత ప్రజలకు వెలుగులు నింపిన హాస్పిటల్ యాజమాన్యం కు కృతజ్ఞతలు తెలిపారు హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ చైతన్య రెడ్డి మాట్లాడుతూ ఈ అల్లూరు గ్రామం నా అమ్మగారి ఊరు అని ఈ ప్రాంతం ప్రజలకు సేవ చేసే భాగ్యం లభించిందని నా జన్మ ధన్యమన్నారు మా సేవలను భవిష్యత్ లో గోదావరివరిలో విస్తరిస్తామన్నారు ఈ కార్యక్రమం లో ఇఎక్స్ కార్పొరేటర్ స్టాలిన్ గౌడ్ డాక్టర్ రాజేందర్ రమణారెడ్డి సంజీవరెడ్డి కొండ్రా సత్య నారాయణ పాల్గొన్నారు.

## సన్మానానికి రాష్ట్ర రెడ్డి సంఘం సుడా చైర్మన్ కోమటిరెడ్డికి ఆహ్వానం

### - అక్టోబర్ 6 న శిల్పకళా వేదికలో సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్రంలో ఎన్నిక కాబడిన రెడ్డి ప్రజా ప్రతినిధులను శాసన మండలి సభ్యులను, కార్పొరేషన్ చైర్మన్ లను వచ్చే నెల ఆరున హైదరాబాద్ లోని శిల్ప కళా వేదికలో సన్మాన కార్యక్రమం రాష్ట్ర రెడ్డి సంఘం చేపట్టింది. అందులో భాగంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని రాష్ట్ర ప్రతి నిధులు అప్పంగారి రాంరెడ్డి, కొలను వెంకటేశ్వర్ రెడ్డి,బుట్టెంగారి మాధవ రెడ్డి,ఉమ్మడి జిల్లా ప్రతినిధులు కూర మహిపాల్ రెడ్డి, జున్నుతుల రాజారెడ్డి,వెన్నం రజిత రెడ్డి,ఎన్నం కిషన్ రెడ్డి,బాణపురం రంగా రెడ్డి,కదార కళాధర్ రెడ్డి నరేందర్ రెడ్డి గృహానికి వెళ్లి ఆహ్వానించారు.

# ప్రజా సమస్యలు పట్టని ప్రత్యేక అధికారి

**- డీజిల్ లేక మూలన పడ్డ జీపీ ట్రాక్టర్ - మండల కేంద్రంలో పేరుకుపోయిన చెత్త**
**- నిధుల విడుదలలో ప్రత్యేక అధికారి నిర్లక్ష్యం - చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్తులు**

**సూర్య కోనరావుపేట**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందించి గ్రామాలను,ప్రజా సంక్షేమం కోసం నిధులను కేటాయిస్తే అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం నీరు గారి పోతుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ట్రాక్టర్ డీజిల్ లేక పది రోజులుగా మూలనపడింది. దీంతో గ్రామంలో చెత్త సేకరింకపోవడంతో చెత్త పేరుకుపోయి పారిశుద్ధ్యం కానరావడం లేదు.గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు స్థానికంగా ఉన్న పెట్రోల్ బంక్ లో రూ. లక్ష వరకు డీజిల్ బిల్లు పెండింగ్ ఉండడంతో ట్రాక్టర్ లో డీజిల్ పోసేందుకు బంక్ నిర్వాహకులు నిరాకరించడంతో గ్రామ పంచాయతీ ట్రాక్టర్ మూలన పడింది.అలాగే గ్రామంలో గతంలో వీధి దీపాల ఏర్పాటు కోసం స్థానికంగా షాపులో రూ.70 వేల వరకు బిల్లులు పెండింగ్



లో ఉన్నాయి.దీంతో కొత్త వీధి దీపాలు ఇచ్చేందుకు షాప్ యజమాని బిల్లులు ఇస్తేనే కొత్తవి ఇస్తానని నిరాకరించడంతో వారం రోజులుగా గ్రామస్తులు అందకారంలోనే అవస్థలు పడుతున్నారు. గ్రామస్తులు ప్రత్యేకాధికారి మండల ఎంపీడీవో శ్రీనివాసమూర్తి దృష్టికి తీసుకు వెళ్లిన పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. పంచాయతీ సిబ్బంది జీతాలలో జాప్యం, గ్రామస్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రత్యేక అధికారి పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కానీ గ్రామ సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయకుండా,గత పంచాయతీ పాలకవర్గంలో నాలుగేళ్ల క్రితం కాంట్రాక్టర్ చేసిన పనులకు బిల్లులు చెల్లించడం కొసమెరుపు. మాజీ సర్పంచ్ గ్రామంలో రూ.లక్షతో బోర్ మోటార్, వీధి దీపాల పనులు చేయించగా వాటికి వెంటనే బిల్లులు చెల్లించిన ప్రత్యేక అధికారి గ్రామంలో నెలకొన్న సమస్యల పై నిధులను విడుదల చేయకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి ప్రత్యేక అధికారైన ఎంపీడీవో పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## నూతన నియామకం

**సూర్య కొత్తపల్లి**

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన జిల్లా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సంఘం యొక్క విస్తరణ చేస్తూ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా చొప్పదండి నియోజకవర్గం చెందిన బూత్కూరి కాంత గారిని నియమిస్తూ జిల్లా కార్యాలయంలో నియామకపత్రం జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల మహేందర్ గారు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్ గారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపోవడంలో తన వంతు పాత్ర పోషించాలని, సంఘ నియమ నిబంధనలకు అనుకూలంగా కట్టుబడి పని చేస్తూ సంఘాన్ని బలోపేతం చేయడంలో తమ వంతు కీలక పాత్ర పోషించాలని సూచించారు. అంతే కాకుండా ఈ నిచ్చెన మెట్ల వ్యవస్థలో అణచివేయబడుతున్న కులాల తరపున ప్రశ్నించే గొంతుకగా మన గళం వినిపించాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి, సంఘ నాయకులు కొయ్యడ మురళి, వేల్పుల అనూష, జాడి మల్లేశం, శారద, చెరుకు జనార్ధన్ , నాగభూషణం, బూత్కూరు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగా మహిళా ప్రధాన కార్యదర్శిగా నియామకం కాబడిన బూత్కూరి కాంత మాట్లాడుతూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పదవి బాధ్యతలు ఇచ్చి నాకు



గౌరవం చేకూర్చినందుకు జిల్లా అధ్యక్షులు జేరిపోతుల మహేందర్ గారికి అలాగే జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో తన కీలక పాత్రను ముందుండి పోషిస్తానని తెలియజేస్తూ, తమ జాతి బిడ్డలకు ( ఎస్సి ఎస్టీ, బీసీ )లకు కష్టం వాటిని సంఘం తరపున ముందుండి పోరాడుతానని బోధించు సమీకరించి పోరాడు అనే నినాదాన్ని తప్పక పాటిస్తానని తెలియజేస్తూ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## మానకొండూరు చెరువులోని వ్యర్థాలను తొలగించాలంటూ కలెక్టర్‌కు వినతిపత్రం

**సూర్య, మానకొండూర్**

మానకొండూరులోని చెరువులో ఈనెల 16న నిర్వహించిన వినాయక నిమజ్జనం కార్యక్రమంలో పేరుకుపోయిన వ్యర్థాలను వెంటనే తొలగించాలంటూ మాజీ జెడ్పిటిసి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మానకొండూర్ ప్రజలు జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం సమయంలో విగ్రహాలతో పాటు చెరువులో పడిన వ్యర్థాలను నిమజ్జనం జరిగి మూడు రోజులు గడుస్తున్నప్పటికీ కూడా వ్యర్థాలను తొలగించ లేదంటూ వారు తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్ కానీ మానకొండూరు గ్రామపంచాయతీ అధికారులకు చెప్పినప్పటికీ వారు పట్టించుకోకపోవడంతో కలెక్టర్ కు వినతి పత్రం ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. వెంటనే కలెక్టర్ స్పందించి చెరువు కట్ట పైన పారిశుద్ధ్య పనులు వెంటనే చేపిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఘనంగా మహమ్మద్ ప్రవక్త జయంతి వేడుకలు

**సూర్య-మానకొండూర్**



మహమ్మద్ ప్రవక్త జయంతి పురస్కరించుకుని మిలాద్ ఉన్ నబీ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. మానకొండూర్ మండల కేంద్రంలో ముస్లింలందరూ గడి జెండా దగ్గర ర్యాలీ మొదలుకొని తూర్పు దర్వాజా మీదుగా పల్లె మీద బస్టాండ్ నుండి తూర్పు దర్గా వద్ద ముంగించారు.వందలాది మంది ముస్లిం సోదరులు చిన్నారులు, పెద్దలు కలిసి శాంతి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ఉపదేశాలు ప్రజలందరిని సన్మార్గంలో నడిపించే విధంగా చేయాలని ఈ ర్యాలీ నిర్వహి ంచడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ వేడుకలలో మహమ్మద్ ఇలియాస్, ఎండి.తాజుద్దీన్, మహమ్మద్ అసురుద్దీన్, మహమ్మద్ అఫ్జల్ ,అంజత్, రఫీ, అబ్దుల్, సమీర్, షాహిద్ అఫ్రిద్, సోహిల్, ఎండీ.హజిక్, బాబా,సోషేల్ ఖాన్,అరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సింగరేణి ఉద్యోగుల సాయం

**- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రూ.10.25 కోట్ల చెక్కు అందజేత**

**సూర్య సెంటినరీ కాలనీ**



తెలంగాణ వరద బాధితుల కోసం సింగరేణి కాలరీస్ అధికారులు, ఉద్యోగులు తమ ఒకరోజు బేసిక్ జీతం 10.25 కోట్ల ను విరాళంగా ప్రకటించారు. ఈ చెక్కును గురువారం రాష్ట్ర సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి ఎనర్జీ సెక్రటరీ రోనాల్డ్ రోస్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ గుర్తింపు, ప్రాతినిధ్య కార్మిక సంఘాల నాయకులు, అధికారుల సంఘం నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, జనక్ ప్రసాద్, లక్ష్మీపతి గౌడ్ తదితరులు అందజేశారు. వరద తెలంగాణ ప్రజల కోసం రాష్ట్రం ప్రభుత్వం తీసుకుంటున్న సహాయ చర్యలకు తోడ్పాటుగా ఈ వితరణ ప్రకటించామని, గతంలో కూడా పలు ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు విరాళాలు అందజేశామని వారు పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులు, అధికారులు తమ ఒకరోజు బేసిక్ వేతనాన్ని వరద బాధితుల కోసం విరాళంగా అందజేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తమ అభినందనలు తెలిపారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ కె.రాజ్ కుమార్, ఐఎన్టీయూసీ జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, అధికారుల సంఘం జనరల్ సెక్రటరీ నర్సింహులు, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి ఎం.సుభాని, జీఎం(పర్సనల్) కవితా నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 48.8 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**- జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్**

**సూర్య మంథని**

మంథని మండలం నాగారం గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న 48.8 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ తెలిపారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో సివిల్ సప్లైస్ కమిషనర్ కార్యాలయ ఓఎస్డి ప్రభాకర్ రెడ్డి పక్కా సమాచారంతో మంథని మండలం నాగారం గ్రామంలో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ, మంథని మండలం నాగారం గ్రామంలో మిని డిసిఏం వ్యాన్ లో అక్రమంగా తరలిస్తున్న 48.8 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తనిఖీల్లో పట్టుకోవడం జరిగిందని అన్నారు. 48.8 క్వింటాళ్ల రేషన్ బియ్యం, మినీ డీసీఎం వ్యాన్ లను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. సీజ్ చేసిన రేషన్ బియ్యాన్ని ఎం.ఎల్.ఎస్ పాయింట్ మంథనికి తరలించామని, డీసీఎం వ్యాన్ ను మంథని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందని పౌరసరఫరాల అధికారి తెలిపారు.వాహనం యజమాని, డ్రైవర్, అక్కడ పనిచేస్తున్న ఇతర లేబర్ ల పై తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ ఉత్తర్వులు 2016 ప్రకారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.వీటి విలువ 2.78 లక్షల విలువ ఉంటుందనీ తెలిపారు. ఈ తనిఖీలలో ఎన్ఫోర్స్మెంట్ సంబంధిత అధికారులు, తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

## రైతన్నల అరెస్టును ఖడించిన మాజీ మంత్రి కొప్పుల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రుణమాఫీ కాలేదని అడిగితే రైతన్నల అరెస్టును మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కాలేదని అడిగితే రైతన్నల అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు?రుణమాఫీ కాలేదని నిరసన తెలిపిన రైతులను అరెస్టు చేయడం పూర్తిగా అప్రజా స్వామికం అని అన్నారు.రైతులను నమ్మిన మోసం చేయడమే నా మీరు చెబుతున్న ఇందిరమ్మ రాజ్యం అంటే అని ప్రశ్నించారు. ఆగస్టు 15 లోపు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిండు కాదా రాష్ట్రంలో మొత్తం మంది రైతులకు రుణమాఫీ చేస్తే రైతులు ఎందుకు ఈ రోజు రోడ్డెక్కారని ప్రశ్నించారు?రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులను ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నార ని మండిపడ్డారు.రైతులను పోలీసు యాక్ట్ పేరుతో వారి గొంతు నొక్కే ప్రయత్నం చూస్తుంది ఈ రేవంత్ రెడ్డి సర్కార్ రుణమాఫీ కాలేదని కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరిగినా రైతులు ఈ రేవంత్ రెడ్డి సర్కార్‌కు కనబడటం లేదా మండిపడ్డారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మొద్దు నిద్ర వదిలి రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా రైతన్నలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.రైతన్నలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ఎస్సీ ఎస్టీ బీసీలందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలి

**సూర్య కొత్తపల్లి / రామడుగు**

ఎలాంటి ఆదాయపరిమితి లేకుండా ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు అలాగే అగ్రవర్ణ కులాల అర్హులకు కూడా కొత్త కార్డులు జారీ చేయాలి. ప్రభుత్వానికి లేఖ విడుదల చేసిన బిఆర్ఎస్ లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే సత్యం కూడా ప్రభుత్వానికి సూచన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీలందరికీ ఎలాంటి ఆదాయపరిమితితో సంబంధం లేకుండా అలాగే అగ్రవర్ణ కులాలలోని అర్హులకు కూడా కొత్త రేషన్ కార్డులు మరియు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కట్టెకోల లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వానికి సూచన చేశారు. ఈరోజు స్థానిక మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి లేఖను విడుదల చేశారు. అలాగే కాపీని సీఎం గారికి రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించినారు .ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ప్రభుత్వం ఒక్క ప్రజా ప్రతినిధుల ద్వారానే సలహాలు, సూచనలు తీసుకోవడం విడ్డూరమని, కొత్త కార్డుల మంజూరులో ప్రజల భాగస్వామ్యం కూడా తీసుకుంటే సమస్యలు తెలిసేవని అన్నారు. తెలంగాణలో ఎంతోమంది ఎస్సీ ఎస్టీ బీసీలు నిరుపేదలని అలాగే ఏదైనా జబ్బు చేస్తే కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని నిస్సహాయులు కాబట్టి ఎస్సీ ఎస్టి బీసీ అందరికీ హెల్త్ కార్డులు మరియు కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని అలాగే అర్హులైన అగ్రవర్ణ కుటుంబాలలోని అర్హులకు కూడా మంజూరు చేయాలని ఆయన తన లేఖ ద్వారా చొప్పదండి నియోజకవర్గం ప్రజల పక్షాన ప్రభుత్వానికి తెలియజేశారు

## పరామర్శ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ హైదరాబాద్ స్టార్ ఆస్పత్రిలో చేతికి శస్త్రచికిత్స చేయించుకుని కోలుకుంటున్న కరీంనగర్ గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎనుగు రవీందర్ రెడ్డిని పరామర్శించడం జరిగింది.

